గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలి

● కలెక్టర్ ఇలా త్రిపాఠి

మైత్రి ట్రాన్స్ క్లీనిక్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్ త్రిపాఠి

నల్లగొండ, నవంబర్ 2: ఒలింపిక్స్ క్రీడల్లో భాగస్వామ్యమై మెడల్స్ సాధించే దిశగా గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో పలు శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీల్లో భాగంగా ఈ నెల 7,8 తేదీల్లో గ్రామీణ స్థాయిలో పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. పోటీల నిర్వహణ కమిటీలో గ్రామ స్థాయిల్లో పంచాయతీ కార్యదర్శి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, సీనియర్ క్రీడాకారుడు సభ్యులుగా ఉంటారన్నారు. 10 నుంచి 12తేదీ వరకు నిర్వహించే మండల స్థాయి ఆటపోటీలకు ప్రత్యేకాధికారి, ఎంపీడీఓ, తాసీల్దార్, ఎంఈఓ, స్కూల్ గేమ్స్ తరపున ఒకరు సభ్యులుగా ఉంటారని తెలిపారు. 16 నుంచి 21 వరకు నిర్వహించే జిల్లాస్థాయి క్రీడల కమిటీలో కలెక్టర్ అధ్యక్షతన ఎస్పీ, వైస్ చైర్మన్‌గా అదనపు కలెక్టర్, స్పెషల్ ఆఫీసర్, ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు, డీఈఓ, జీఎం ఇండస్ట్రీస్, మున్సిపల్ కమిషనర్, డీపీఆర్వోలు సభ్యులుగా ఉంటారని పేర్కొన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్, డీఆర్వో అమరేందర్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, స్పోర్ట్స్ అధికారి నర్సిరెడ్డి పాల్గొన్నారు.

బాధితుల సమస్యలు పరిష్కరించాలి

నల్లగొండ : ఫిర్యాదుదారుల సమస్యలను ఎప్పటికప్పుడే పరిష్కరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. సోమవారం ప్రజావాణిలో భాగంగా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో బాధితుల నుంచి ఆమె ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజావాణిలో 66 ఫిర్యాదులు రాగా వాటిని ఆయా శాఖలకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు.

మైత్రి ట్రాన్స్ క్లీనిక్ ప్రారంభించిన కలెక్టర్

నీలగిరి : ప్రజా పరిపాలన దినోత్సవంలో భాగంగా సోమవారం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన మైత్రీ ట్రాన్స్ క్లీనిక్(ట్రాన్స్‌జెండర్ క్లీనిక్)ను కలెక్టర్ ప్రారంభించారు. కార్యక్రమంలో డీఎంహెచ్ఓ పుట్ల శ్రీనివాస్, జిల్లా సంక్షేమాధికారి కేవీ కృష్ణవేణి, ఆస్పత్రి సూపరింటెండెంట్ అరుణకుమారి, డెర్మటాలజీ హెచ్ఓడీ నరసింహరావు పాల్గొన్నారు.

శక్తి పోల్స్ నిర్మాణానికి శంకుస్థాపన

శక్తి పోల్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి

నీలగిరి, డిసెంబర్2 :ఎస్‌డీఎఫ్ నిధులు రూ.10 లక్షలతో నిర్మించనున్న శక్తిపోల్స్‌కు సోమవారం మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి క్లాక్‌టవర్ సెంటర్‌లో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు రాజకీయాలకు అతీతంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ అబ్బగోని రమేశ్, కాంగ్రెస్ నాయకులు గుమ్ముల మోహన్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, ఏఈ దిలీప్‌భార్గవ్ పాల్గొన్నారు.

నల్లగొండ కళాకారులకు జాతీయ అవార్డులు

కళాకారులు నివాస్, చింతల యాదగిరికి అవార్డు పత్రాలు అందజేస్తున్న నిర్వాహకులు

రామగిరి, డిసెంబర్ 2: నల్లగొండకు చెందిన కళాకారులకు బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అవార్డులను అందించింది. కవి, గాయకుడు చింతల యాదగిరికి సాహిత్యరత్న అవార్డు, గ్రానైట్‌పై 10వేలకుపైగా శిల్పచిత్రాలు గీసిన కొండేటి నివాస్‌కు జాతీయ కళా రత్న అవార్డును అందుకున్నారు. సోమవారం హైదరాబాద్‌లో అకాడమి జాతీయ ప్రధాన కార్యాలయంలో అకాడమి జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ వారికి ఎంపిక పత్రాలను అందించారు. ఈ నెల 15న న్యూఢిల్లీలోని ఏపీ భవన్‌లో జరిగే జాతీయ సదస్సులో అవార్డులను అందించనున్నట్లు వెల్లడించారు.

ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తిని కాపాడిన పోలీసులు

శాలిగౌరారం, డిసెంబర్2 : తండ్రితో గొడవ పడి ఆత్మహత్యకు యత్నించిన వ్యక్తిని సోమవారం పోలీసులు కాపాడారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని అంబారిపేట గ్రామానికి చెందిన శివకోటి ఉపేంద్రాచారి(30)కి అతడి తండ్రికి మధ్య సోమవారం వాగ్వాదం చోటు చేసుకుంది. దాంతో తాను ఆత్మహత్య చేసుకుంటానని చెప్పి బయటికి వెళ్లాడు. గమనించిన చుట్టుపక్కల వారు విషయాన్ని పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే గ్రామానికి చేరుకున్న పోలీసులు గాలింపు చేపట్టి ఉపేంద్రాచారి ఆచూకీ కనిపెట్టారు. అతడిని మండల కేంద్రంలోని పీహెచ్‌సీకి తరలించి వైద్య పరీక్షలు చేయించడంతో పాటు కౌన్సెలింగ్ ఇచ్చి ఇంటికి పంపించారు. తక్షణమే స్పందించి ఉపేంద్రాచారిని కాపాడిన పోలీసులను ఎస్ఐ సైదులు అభినందించారు.

BEFORE THE HON'BLE SUB REGISTRAR OF CHITS (O/o DISTRICT REGISTRAR OF REGISTRATION OF CHITS) AT : MAHABUBNAGAR ARBITRATION CLAIM PETITION NO. 49 of 2024

Between:
KAPIL CHIT (HYDERABAD) PVT, LTD, Mahabubnagar2 Branch, Represented by its Legal Officer Sri.M.Srinaiah. ...DISPUTANT

AND

Pittala Anjaneyulu & Others ...OPPONENTS No: 1 to 4

NOTICE

1. P.Anjaneyulu, S/o Venkataiah, Age: 30 Years, Occ: Dairy Forum, R/o: H.No: 2-106, Chennavalli, Balanagar, Mahabubnagar Dist.
2. M.Naresh, S/o: Ramulu, Age: 32 Years, Occ: Police Constabole at SPL Police, Film Nagar, R/o: Hanmaspally, Nawabpet (M), Mahabubnagar Dist.
3. G.Srinivasulu, S/o G.Ramulu, Age: 48 Years, Occ: PG Teacher at TSWRS & JC(B), Madanapuram, R/o: H.No: 8-11, Kothepally, Gudiwada, Nalgonda Dist.
4. K.Shivaiah, S/o K.Ramulu, Age: 25 years, Occ: It returns, surety, R/o H.No. 4-66, Kothapeta, Mahabubnagar Dist. ...OPPONENTS No: 1 to 4

Where as the above Disputant have filed above Arbitration case. Against you and another by Disputant in Form No. XVII, Chapter XII and Section 64 of the Chit Funds Act, 1982 & Rule 45 of the T.S. Chit Fund Rules 2008. The said case stands posted on **07-12-2024** for your appearance . You are hereby directed to appear before the above Registrar on said date at 11-00 a.m. either in person or through Advocate, in default the matter will be decided on the material available on record.

// BY ORDER OF THE SUB- REGISTRAR OF CHITS //

Counsel for Disputant
MOHAMMED.AVEZ, Advocate
H.No: 1-6-61/F, Palsab Gutta, MAHABUBNAGAR
(Cell: 9848234978)
Date: 25-11-2024

కేజీబీవీలో ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తులు

చందంపేట, డిసెంబర్ 2: మండల కేంద్రంలోని కేజీబీవీలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎస్ఓ కవిత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గణితం, ఆంగ్లం ఉపాధ్యాయ పోస్టులకు గానూ గెస్ట్ ఫ్యాకల్టీగా మహిళా అభ్యర్థులు అర్హులని పేర్కొన్నారు. అర్హులైన వారు రెండు రోజుల్లోగా దరఖాస్తులను పాఠశాలలో సమర్పించాలని కోరారు.

బోటని అధ్యాపకురాలి పోస్టుకు..

మాడ్గులపల్లి : మిర్యాలగూడ మండలంలోని శ్రీనివాస్‌నగర్‌లో ఉన్న మాడ్గులపల్లి కేజీబీవీలో పీజీ సీఆర్‌టీ బోటని పోస్టుకు అతిథి అధ్యాపకురాలిగా పని చేసేందుకు ఆసక్తి గల వారు దరఖాస్తు చేసుకోవాలని ఎస్ఓ కె.సునీత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం విద్యా సంవత్సరంలోనే విధులు నిర్వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అర్హత, ఆసక్తిగల మహిళా అభ్యర్థులు రెండో రోజుల్లో దరఖాస్తులను మాడ్గులపల్లి కేజీబీవీలో అందించాలని సూచించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

CHANGE OF NAME

I THAVITI NAGABRAMHA CHARY S/O. THOVITI JALENDARA CHARY, M.SC, B.Ed, S.G.T, Emp.ID,1955795 shall henceforth be known as **THOVITI NAGA BRAHMA CHARY S/O THOVITI JALENDRA CHARY** for the purpose of correction of wrong entries occurred in school records due to parental mistakes.

SSC, ఇంటర్ మెమోలు పోయినవి

కే.గౌతమాదిత్య, తండ్రి:రామారావు, కీతవారి గూడెం గ్రామం, గరిడేపల్లి మండలం, సూర్యాపేట జిల్లా అను పేరు గల 10th CBSE మరియు Inter ఒరిజినల్ మెమోలు కీతవారి గూడెం నుండి గరిడేపల్లికి వెళ్తుండగా మార్గ మధ్యలో పోయినవి. దొరికినవారు సంప్రదించగలరు. సెల్: 6300149513.

NLG-

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ: 9182777626 | నల్లగొండ: 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777630 | హుజూర్‌నగర్: 9182777638

విద్యార్థులు చనిపోతున్నా ప్రభుత్వానికి పట్టింపేది

● బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు స్వామి యాదవ్, వేముల రాజు
● గురుకుల, బీసీ, ఆశ్రమ పాఠశాలల సందర్శన

దేవరకొండ బాలికల పాఠశాలలో ఆహారాన్ని పరిశీలిస్తున్న బీఆర్ఎస్‌వీ నాయకులు

చందంపేట(దేవరకొండ), డిసెంబర్ 2 : గురుకుల పాఠశాలల్లో ఫుడ్ పాయిజన్ కారణంగా విద్యార్థులు మృత్యువాత పడుతున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు స్వామియాదవ్, వేముల రాజు అన్నారు. గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా సోమవారం కొండభీమనపల్లి బీసీ బాలుర గురుకుల పాఠశాల, మైనార్టీ బాలుర గురుకులం, గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల, దేవరకొండ పట్టణంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలను వారు సందర్శించారు. పరిసరాలను, భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 11 నెలల వ్యవధిలో 52 మంది విద్యార్థులు మరణించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫుడ్‌పాయిజన్ ఘటనలకు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హాస్టళ్లలో వంట గదులను, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా చర్యలు తీసుకోవాన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్‌వీ నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ, రాష్ట్ర కార్యదర్శి నాగార్జున, నాయకులు కట్ట శ్రీను, లక్ష్మణ్, పొట్ట మధు, వెంకటేశ్, గుండాల వెంకట్, బాబా, శ్రీనునాయక్ పాల్గొన్నారు.

జీసీ హాస్టల్ సందర్శన

నల్లగొండ రూరల్ : నల్లగొండ పట్టణంలోని శివాజీ నగర్‌లో గల బీసీ వసతి గృహాన్ని బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మరబోయిన నాగార్జున, కట్ట శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కడారి స్వామి సోమవారం రాత్రి సందర్శించారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహారాన్ని పరిశీలించారు. నిరంతరం విద్యార్థులకు బీఆర్ఎస్‌వీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. తక్షణమే విద్యశాఖ, సంక్షేమ శాఖ మంత్రులను నియమించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఓయూ కార్యదర్శి మిథున్ ప్రసాద్, నాయకులు అమ్మటి ప్రణీత్, శ్రీనివాస్ నాయక్, సాయి కుమార్, సంపత్, బాలజీ పాల్గొన్నారు.

గిరీశ్ కుటుంబ సభ్యులకు కంచర్ల పరామర్శ

రాజ్యలక్ష్మి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, నాయకులు

నల్లగొండ, నవంబర్ 2: జిల్లా కేంద్రానికి చెందిన తల్లం గిరీశ్ తల్లి రాజ్యలక్ష్మి ఇటీవల మృతి చెందారు. మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి సోమవారం ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. రాజ్యలక్ష్మి మృతికి సంతాపం వ్యక్తం చేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు బోనగిని దేవేందర్, నాయకులు మెరుగు గోపి, కాసం శేఖర్, బుక్కా ఈశ్వరయ్య, రాపోలు వెంకటేశ్వర్లు ఉన్నారు.

బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలి

● అదనపు ఎస్పీ రాములునాయక్

బాధితులతో మాట్లాడుతున్న అదనపు ఎస్పీ రాములునాయక్

నీలగిరి, డిసెంబర్ 2 : పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు ఎస్పీ రాములునాయక్ అన్నారు. సోమవారం గ్రీవెన్స్‌డే సందర్భంగా జిల్లా నలు మూలల నుంచి వచ్చిన బాధితుల నుంచి తన చాంబర్‌లో ఫిర్యాదులు స్వీకరించారు. సుమారు 30 ఫిర్యాదులు రాగా వాటిని సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు బదిలీ చేసి బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. బాధితుల ఫిర్యాదును ఆన్‌లైన్‌లో పొందుపర్చి నిత్యం పర్యవేక్షణ చేయాలన్నారు.

డ్రగ్స్‌పై అవగాహన సదస్సు పోస్టర్ ఆవిష్కరణ

పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎంజీయూ వీసీ అల్తాఫ్ హుస్సేన్, రిజిస్ట్రార్ ఆకుల రవి

రామగిరి, డిసెంబర్ 2:ఎంజీయూ పరిధిలోని డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థులకు వర్సిటీ ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో డ్రగ్స్‌పై నిర్వహించే అవగాహన సదస్సు పోస్టర్లను సోమవారం వీసీ ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్‌పై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలని సూచించారు. టీఎస్‌నాబ్‌తో కలిసి వీటిని నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ అల్వాల రవి, వర్సిటీ మౌలిక వసతుల కల్పనాధికారి ఆకుల రవి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ పి.మద్దిలేటి, పీఓ నీలకంఠం శేఖర్ పాల్గొన్నారు.

వీఆర్ఏ వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని ధర్నా

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న వీఆర్ఏ వారసులు

నల్లగొండ, నవంబర్ 2: జీఓ నంబర్ 81 ప్రకారం వీఆర్ఏ వారసులకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ సోమవారం కలెక్టరేట్ ఎదుట వీఆర్ఏ వారసులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 3,700 మంది వీఆర్ఏల వారసులు ఉన్నారని, వారంతా ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని, ప్రభుత్వం స్పందించి వారికి న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో సైదులు, శ్రీనివాస్, జానయ్య పాల్గొన్నారు.

కూలీలకు ఉపాధిహామీ పనులు కల్పించాలి

● అడిషనల్ పీడీ నవీన్

సామాజిక తనిఖీ సభలో పాల్గొన్న అధికారులు

కట్టంగూర్, డిసెంబర్ 2 : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం జాబ్‌కార్డు కలిగి ఉన్న కూలీలు అడిగిన వెంటనే పనులు కల్పించాలని అడిషనల్ పీడీ నవీన్ ఆదేశించారు. మండలంలో ఉపాధిహామీ పథకం ద్వారా ఏప్రిల్ 2023 నుంచి మార్చి 2024 వరకు జరిగిన పనులపై సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో 14వ విడుత సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. మండలంలోని 22 గ్రామాల్లో చేపట్టిన వివిధ పనులపై సంబంధిత అధికారులు నివేదికను చదివి వినిపించారు. ఉపాధిహామీ కింద మండలంలో మొత్తం రూ. 5,93,13,213 ఖర్చు చేయగా కూలీలకు రూ. 5,65,60,157, సామగ్రికి రూ. 27,53,056 చెల్లించినట్లు అధికారులు వెల్లడించారు. లెక్కల్లో ఉన్న తేడాలను గుర్తించిన అడిషనల్ పీడీ ఉపాధిహామీ సిబ్బందితో పాటు పంచాయతీ కార్యదర్శుల నుంచి రూ.24,562ను రికవరీ చేయాలని ఆదేశించారు. ఏపీడీలు యామినిరెడ్డి, నర్సింహారావు, డీవీఓ వేణుగోపాల్‌రావు, ఫసియొద్దీన్, ఎంపీడీఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాశ్‌రావు, ఏవీఓ గౌతమి, ఏఈలు నవీన్, జమీల్, ఏపీఓ రామ్మోహన్, కార్యదర్శులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న నగలు అప్పగింత

కట్టంగూర్, డిసెంబర్ 2 : బ్యాంక్ పనిమీద వచ్చిన మహిళ తన బంగారు నగలను పోగొట్టుకోగా.. పోలీసులు వాటిని గుర్తించి సోమవారం బాధితురాలికి అప్పగించారు. ఎస్ఐ రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం.. కట్టంగూర్ గ్రామపంచాయతీ పరిధిలోని అంబటివాగుకు చెందిన మల్లెబోయిన లక్ష్మమ్మ తన కుమారుడితో కలిసి నవంబర్ 28న మండల కేంద్రంలోని ఏపీజీవీబీకి వచ్చింది. కవర్‌లో ఉన్న బ్యాంక్‌పాస్‌బుక్ తీస్తున్న క్రమంలో అందులో ఉన్న బంగారు నగల పర్సు కింద పడిపోయింది. ఇంటికి వెళ్లిన తర్వాత గమనించిన లక్ష్మమ్మ స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు బ్యాంక్ వద్ద ఉన్న సీసీ కెమెరా పరిశీలించగా కట్టంగూర్‌కు చెందిన పిల్లి ఇద్దయ్యకు దొరికినట్లుగా గుర్తించి అతడికి సమాచారం అందించారు. సోమవారం ఎస్ఐ సమక్షంలో బాధితురాలికి బంగారు నగలు అందజేశారు.

ఆర్టీసీ ఆర్ఎంగా జానిరెడ్డి బాధ్యతలు

ఆర్ఎం జానిరెడ్డి

నల్లగొండ సిటీ, డిసెంబర్ 2: ఆర్టీసీ రీజినల్ మేనేజర్‌గా జానిరెడ్డి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండ రీజియన్ వంద శాతం కంటే ఎక్కువ ఓఆర్ ఉండి రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉందన్నారు. ఉద్యోగులు ఇదే స్ఫూర్తిని కొనసాగించాలన్నారు. ఉద్యోగుల సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

ఎస్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శిగా భానుప్రకాశ్‌గౌడ్

భానుప్రకాశ్ గౌడ్

రామగిరి, డిసెంబర్ 2: ఎస్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శిగా తండు భానుప్రకాశ్‌గౌడ్‌ను నియమించారు. ఆదివారం జిల్లా కేంద్రంలో జరిగిన సంఘం జిల్లా కౌన్సిల్ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సదానందం గౌడ్, జిల్లా అధ్యక్షుడు కొనకంచి వీరరాఘవులు భానుప్రకాశ్‌గౌడ్‌కు నియామక ఉత్తర్వులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంతోపాటు ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

జిల్లా క్రీడలశాఖ అధికారిగా నర్సిరెడ్డి

కుంభం నర్సిరెడ్డి

నల్లగొండ రూరల్, డిసెంబర్ 2: జిల్లా యువజన, క్రీడలశాఖ అధికారిగా కుంభం నర్సిరెడ్డి సోమవారం బాధ్యతలు చేపట్టారు. కనగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పీడీగా పని చేస్తున్న నర్సిరెడ్డికి డీవైఎస్ఓగా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఉత్తర్వులు జారీ చేశారు. బాధ్యతలు చేపట్టిన నర్సిరెడ్డికి ఉద్యోగ , క్రీడా సంఘాల ప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు.

నకిరేకల్ ఏడీఏగా హరిత


హరిత

నకిరేకల్, డిసెంబర్ 2 : నకిరేకల్ సహాయ వ్యవసాయ సంచాలకులుగా హరిత సోమవారం తన కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. హైదరాబాద్‌లోని రూరల్ డెవలప్‌మెంట్ కమిషనర్ కార్యాలయం నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. గతంలో ఏడీఏగా పనిచేసిన రామారావునాయక్ జనగామకు బదిలీ కాగా నకిరేకల్ ఏఓ జానిమియా ఇన్‌చార్జి ఏడీఏగా బాధ్యతలు నిర్వర్తించారు.

సీఎం కప్‌లో పాల్గొనేందుకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్

నల్లగొండ రూరల్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సీఎం కప్ –2024 క్రీడా పోటీల్లో పాల్గొనేందుకు క్రీడాకారులు https//cmcup2024.telangana.gov.in వెబ్‌సైట్‌లో తమ పేరు నమోదు చేసుకోవాలని జిల్లా క్రీడాలశాఖ అధికారి నర్సిరెడ్డి తెలిపారు. గ్రామం నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఒక సారి రిజిస్ట్రేషన్ చేసుకుంటే సరిపోతుందని పేర్కొన్నారు.

విద్యార్థులకు ల్యాప్‌టాప్స్ అందచేత

పెద్దవూర, డిసెంబర్ 2: మండల కేంద్రంలోని గిరిజన గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు పవన్, శివాజీ ఐఐటీలో సీటు సాధించడంతో వారికి ఎంఈవో తరి రాము సోమవారం ల్యాప్‌టాప్‌లు అందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మంగ్తా భూక్యా, వైస్ ప్రిన్సిపాల్ మధుసూదన్, వార్డెన్ పరుశురామ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలి

● సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్

పాఠశాలలో భోజనాన్ని పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, డీఎస్పీ రాజశేఖర్‌రాజు

మిర్యాలగూడ, డిసెంబర్ 2: విద్యార్థులకు అందించే భోజనాన్ని తాజా కూరగాయలతో నాణ్యతా ప్రమాణాలతో తయారు చేయాలని, లేక పోతే చర్యలు తప్పవని సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్ హెచ్చరించారు. పట్టణంలోని మైనార్టీ గురుకుల పాఠశాలను సోమవారం ఆయన డీఎస్పీ రాజశేఖర్‌రాజుతో కలిసి సందర్శించారు. పాఠశాల ఆవరణ, వంటగది, విద్యార్థులకు అందించే భోజనాన్ని పరిశీలించారు. ఏదైనా సమస్య వస్తే అధికారులకు ఫిర్యాదు చేయాలని విద్యార్థులకు సూచించారు. తాసీల్దార్ హరిబాబు, సీఐ నాగార్జున ఉన్నారు.

చందంపేట : మండలంలోని తెల్దేవర్‌పల్లి ఆశ్రమ పాఠశాలను తాసీల్దార్ శ్రీనివాస్ సోమవారం సందర్శించారు. విద్యార్థుల కోసం వండిన ఆహారాన్ని పరిశీలించారు. పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, నాణ్యత విషయంలో రాజీ పడొద్దని సూచించారు. ఆయన వెంట ఆర్ఐ సంజీవరావు, వార్డెన్ రమణమూర్తి ఉన్నారు.

మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ధ్యేయం

● ఎమ్మెల్యే బాలూనాయక్


మహిళా సంఘాలకు చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే బాలూనాయక్

చందంపేట(దేవరకొండ), డిసెంబర్ 2 : మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ అన్నారు. ప్రజా విజయోత్సవాల్లో భాగంగా సోమవారం పట్టణంలోని సాయి శివ ఫంక్షన్‌హాల్లో మహిళా సాధికారత కోసం స్త్రీ నిధి, బ్యాంక్ లింకేజీ, వడ్డీ లేని రుణాలు అందించారు. అనంతరం ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా లబ్ధి పొందుతున్న మహిళలతో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న మహిళా సంక్షేమ పథకాలను అర్హులైన వారు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని కోరారు. కార్యక్రమంలో డీఆర్‌డీఓ శేఖర్‌రెడ్డి, దేవరకొండ ఆర్డీఓ రమణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమునా మాధవరెడ్డి, దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, ఎంపీడీఓలు డానియల్, లక్ష్మి, ప్రేమ్‌కిరణ్, బాలరాజురెడ్డి, రాంచంద్రు, మాజీ ఎంపీపీలు జానియాదవ్, బిక్కునాయక్, పార్వతీచందునాయక్, పీఏసీఎస్ చైర్మన్లు వేణూధర్‌రెడ్డి, శ్రీశైలంయాదవ్, జాలె నర్సింహారెడ్డి, మాజీ జడ్పీటీసీలు బుజ్జీలచ్చిరాంనాయక్, అరుణాసురేశ్‌గౌడ్, హనుమంతు వెంకటేశ్‌గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

కొండ్రపోల్ లిఫ్ట్‌ను త్వరగా పూర్తిచేయాలి

● ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

ఎత్తిపోల పథకం పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బీఎల్ఆర్

దామరచర్ల, డిసెంబర్ 2: కొండ్రపోల్–కేశవాపురం ఎత్తిపోతల పథకం పనులను త్వరగా పూర్తిచేసి రైతులకు సాగునీరు అందించాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. మండలంలోని లావూరితండా శివారులోని మూసీనది వద్ద నిర్మిస్తున్న లిఫ్ట్‌ను ఆయన సోమవారం పరిశీల